# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


| సంచిక : 365 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 23-2 -2025 | వెల : .రూ. 5.00 |
|---|---|---|---|---|---|



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా నియామకం

న్యూఢిల్లీ,
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి

-మిగతా 2 లో

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం


- నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది
- కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి
- కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

-మిగతా 2 లో







## మిర్చి రైతుల సమస్యలపై బాబు ఫోకస్

- ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చ
- కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకుంటాం
- రైతు సంఘం నేతలతో చంద్రబాబు చర్చ

అమరావతి,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మిర్చి రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబుతో రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు శనివారం ఏపీ సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు మన్నవ సుబ్బారావు వెల్లడించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం

-మిగతా 2 లో

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం

- శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం
- సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పై కప్పు
- ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలించి చికిత్స
- సీఎం రేవంత్ దిగ్బ్రాంతి...హుటాహుటిని ఉత్తమ్ చేరిక




నాగర్‌కర్నూలు,
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం

-మిగతా 2 లో

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

- సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్న మోడీ



హైదరాబాద్,
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు.
ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు.

-మిగతా 2 లో



## కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

నిజామాబాద్, (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం

-మిగతా 2 లో

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే



- రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్
- ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు

-మిగతా 2 లో



## మహిళలకు నెలనెలా... 2500 పథకం

- చర్చించేందుకు అవకాశం ఇవ్వండి
- సీఎం రేఖాగుప్తాకు మాజీ సీఎం అతిషి లేఖ

న్యూఢిల్లీ,
ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అతిషి లేఖ రాశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే పథకం గురించి చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 23న ఆప్ శాసనసభా పక్షాన్ని కలవడానికి సమయం ఇవ్వాలని లేఖలో రేఖా గుప్తాను కోరారు.

-మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 పరీక్షలు యధాతథం

- పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్పష్టీకరణ




అమరావతి,
ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 పరీక్షలు ఆదివారం 23వ తేదీ యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇటీవల ఈ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఏపీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది. కమిషన్

-మిగతా 2 లో

# ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం

(మొదటి తరువాయి)

రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిప్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టలలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి నిజమైన కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు. కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 పరీక్షలు యధాతథం

(మొదటి తరువాయి)

తెలిపిన ప్రకారం, ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది. ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం. అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది. ఈ ప్రకటనపై గ్రూప్ 2 అభ్యర్థులు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఈ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయిన అభ్యర్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, సరిగా ప్రిపేర్ కానీ వారు మాత్రం నిరాశపడుతున్నారు. గ్రూప్ 2 పరీక్షలు ఏపీ వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహించబడనున్నాయి. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో ఉన్న సమాచారం ఆధారంగా తమ పరీక్షా కేంద్రాలను చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి చేరుకోవాలని, అవసరమైన పత్రాలను కూడా తీసుకురావాలని కమిషన్ ఈ సందర్భంగా సూచించింది. ఏపీపీఎస్సీ అభ్యర్థుల పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులకు ఎలాంటి సందేహాలైనా ఉంటే, వారు కమిషన్ అధికారిక నంబర్ లేదా ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో రేపు జరిగే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల కోసం అభ్యర్థులు తమ సన్నాహాలను పూర్తి చేసుకోవాలని కమిషన్ సూచనలు జారీ చేసింది. పరీక్షకు హాజరయ్యే సమయంలో నిబంధనలను పాటించాలని సూచించింది.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

(మొదటి తరువాయి)

చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్‌ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

(మొదటి తరువాయి)

ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్ముగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్‌టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

## మిర్చి రైతుల సమస్యలపై బాబు ఫోకస్

(మొదటి తరువాయి)

కట్టుబడి ఉందని రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు తెలిపారు. సీఎం చంద్రబాబు రైతులకు సంబంధించి కొన్ని సూచనలు చేశారని అన్నారు. ఎకరాకు రూ.3 లక్షలు అవుతుందంటే సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. మిర్చి పంటలకు టెక్నాలజీ. వాడమని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఎలక్ట్రానిక్ కాటా ఉపయోగించమని సీఎం చెప్పారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం అందుతుందని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకుంటాయని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జగన్ వచ్చినపుడు నిజమైన రైతులు ఆందోళన చేయలేదని చెప్పారు. కిరాయి మూకలు వచ్చి ఆందోళన చేశారని మన్నవ సుబ్బారావు పేర్కొన్నారు. అంతకుముందు మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెంటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్చి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు.

## కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

(మొదటి తరువాయి)

చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

(మొదటి తరువాయి)

సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది.

## మహిళలకు నెలనెలా... 2500 పథకం

(మొదటి తరువాయి)

ఈనెల 20నే ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. సాయంత్రం కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఆయుష్మాన్ భారత్ పథకంపై నిర్ణయం తీసుకున్నారు. ఇక రేఖా గుప్తా ప్రమాణస్వీకారం రోజునే అతిషి ప్రెస్‌మీట్ పెట్టి.. తొలి కేబినెట్‌లోనే మహిళలకు రూ.2,500 పథకంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు కదా? అని నిలదీశారు. ఈ పథకం ఎప్పుడు అమలు చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. దీనిపై శుక్రవారం రేఖా గుప్తా స్పందిస్తూ.. ఒక్క రోజు కాకముందే అతిషి విమర్శలు చేస్తున్నారంటూ తప్పుపట్టారు. కాంగ్రెస్, ఆప్ పాలించిన రోజులు గుర్తుచేశారు. మీరేం చేశారంటూ రేఖా గుప్తా తిరిగి ప్రశ్నించారు. తాజాగా మరోసారి అతిషి.. మహిళలకు రూ.2,500 పథకం గురించి లేఖ రాశారు. దీనిపై రేఖా గుప్తా ఎలా స్పందిస్తారో చూడాలి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48, ఆప్ 22 సీట్లు సాధించాయి. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కాషాయ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అనూహ్యంగా రేఖా గుప్తాకు ముఖ్యమంత్రి పదవి దక్కింది.

## తెలుగు పంచాంగం 23/2/2025,ఆదివారం



**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:41 ?
సూర్యాస్తమయం: సాయంత్రం 6:17
**తిథి:**
కృష్ణ పక్ష దశమి
ప్రారంభం: ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 1:19
ముగింపు: ఫిబ్రవరి 23 మధ్యాహ్నం 1:56
కృష్ణ పక్ష ఏకాదశి
ప్రారంభం: ఫిబ్రవరి 23 మధ్యాహ్నం 1:56
ముగింపు: ఫిబ్రవరి 24 మధ్యాహ్నం 1:45 ?
**నక్షత్రం:**
మూల
ప్రారంభం: ఫిబ్రవరి 22 సాయంత్రం 5:40
ముగింపు: ఫిబ్రవరి 23 సాయంత్రం 6:42
పూర్వాషాఢ
ప్రారంభం: ఫిబ్రవరి 23 సాయంత్రం 6:42
ముగింపు: ఫిబ్రవరి 24 సాయంత్రం 6:58
**శుభ సమయాలు:**
అమృతకాలం: మధ్యాహ్నం 12:07 నుండి 1:47 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:06 నుండి 12:52 వరకు
**అశుభ సమయాలు:**
రాహుకాలం: సాయంత్రం 4:50 నుండి 6:17 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:29 నుండి 1:56 వరకు
దుర్ముహూర్తం: సాయంత్రం 4:44 నుండి 5:30 వరకు
వర్జ్యం: సాయంత్రం 5:02 నుండి 6:42 వరకుబీ రాత్రి 4:25 నుండి ఉదయం 6:02 వరకు
**పండితుల సూచన:**
ఆదివారం రోజున సూర్యనారాయణ స్వామిని పూజించడం శ్రేయస్సును అందిస్తుంది. సూర్యారాధన ద్వారా ఆరోగ్యం మరియు శాంతి పొందవచ్చు.

# ప్రజా ప్రయోజనాలు కోసమే ఎల్ఆర్ఎస్

**-ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం**
**-షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్**





**షాద్ నగర్, ఫిబ్రవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : అనుమతిలేని లే అవుట్లలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలు కోసమే ఎల్ఆర్ఎస్ అవకాశం కల్పించడం హర్షనీయమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో వారు పేర్కొంటూ.. అనుమతిలేని లే అవుట్లలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించిందని దీంతో వాటిని కొనుగోలు చేసినవారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్‌కి అవకాశం లేకుండాపోయిందని వారందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ ప్లాట్లకి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశమిచ్చిందన్నారు. వ్యక్తిగతంగా ప్లాట్లుకొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉన్నవారితోపాటు లే అవుట్లలో విక్రయం కాకుండా పెద్దసంఖ్యలో మిగిలిన స్థలాలకి క్రమబద్ధీకరణ పథకం అమలయ్యేలా వెసులుబాటు కల్పించిందన్నారు. ఉదాహరణకు లేఅవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్అయి మిగిలిన 90 శాతానికి రిజిస్టర్ కాకుంటే ఎల్?ఆర్ఎస్ కింద వాటి క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్‌కి అవకాశం కల్పిస్తారని ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి, విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రుసుంలో రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. అయితే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మార్చి 31 కాకుండా మరింత గడువును పెంచాలని వారు ప్రభుత్వానికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నారు. పేదలు నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజల ప్రయోజనాలని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఏర్పాట్లు చేయడం కూడా హర్షనీయమని తెలిపారు ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ గడువును మరింత పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# ఎలికట్ట మైసమ్మ దేవాలయానికి రూ . 2.21 లక్షల భారీ విరాళం

**-షాద్ నగర్ ఎంఎన్ఆర్ సేవా సంస్థల అధినేత సోమిరెడ్డి నరేందర్ రెడ్డి**
**-ఎలికట్ట గ్రామస్తులకు చెక్కు అందజేసిన నరేందర్ రెడ్డి**



**ఫరూక్ నగర్, ఫిబ్రవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఫరూక్ నగర్ మండలం ఎలుకట్ట గ్రామంలో నిర్మిస్తున్న మైసమ్మ దేవాలయానికి ఎంఎన్ఆర్ సేవా సంస్థల అధినేత, మధురాపురం వాసి సోమిరెడ్డి నరేందర్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. శనివారం రూ. 2.21 లక్షల రూపాయలను భవానీ మాత దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాల రాజు, శ్రీపతి రెడ్డి, యాదయ్య, రామస్వామి, ఆర్ల యాదయ్య తదితరుల ఆధ్వర్యంలో చెక్కును అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆశీర్వాదం బలం ఉంటేనే గ్రామాలకు ఎలాంటి చీడపీడలు వాటిల్లవని తెలిపారు. గ్రామీణులు మొదట ఆరాధించే గ్రామ దేవతల్లో మైసమ్మ ఎంతో ప్రధానమని పేర్కొన్నారు. గ్రామానికి అరిష్టం జరగకుండా గ్రామదేవతలు రక్షణగా నిలుస్తారని అలాంటి గ్రామ దేవతల ఆలయాలను నిర్మించేందుకు తనవంతు సహకారం అందిస్తున్నానని అన్నారు. గ్రామస్తుల అభీష్టం మేరకు ఆలయ నిర్మాణానికి తనవంతు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరంగా చేపట్టినట్టు గుర్తు చేశారు. ఈ ప్రాంతంలోని అతి ముఖ్యమైన ప్రధాన అంబా భవాని ఆలయానికి కూడా తనవంతు ఆర్థిక సహకారం గతంలో చేసినట్లు ఆయన తెలిపారు. తన దృష్టిలో గుడి బడి ఎంతో ముఖ్యమని వాటికోసం ఆర్థికంగా తోడ్పాటున అందిస్తానని సోమిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎలుకట్ట గ్రామస్తులు సోమిరెడ్డి నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు..


# కేబియస్ సమృద్ధి బ్యాంక్ సిఎస్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా పాఠశాలకు బస్సు దానం



**మంచాల,ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచాల మండలం ఆంబోతు తండా గ్రామంలో ఉన్న ఛాలెంజర్ ఐసిఎఫ్ పాఠశాలకు కేబియస్ కృష్ణ బీమా సమృద్ధి బ్యాంక్ వారు తమ సిఎస్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థుల కోసం నూతన బస్సును డొనేట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సిఎస్ఆర్ ప్రాజెక్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాసులు, కేబియస్ యండిడి దుర్గ ప్రసాద్, సహాయత ట్రస్ట్ ప్రాజెక్ట్ సిఓఓ మెజర్ జనరల్ ఎన్. డి. ప్రసాద్, ప్రాజెక్ట్ మేనేజర్ మహమ్మద్ అలీ, ఇంచార్జ్ ఎ. శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్ల అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని సందర్శించండి

**మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి**



**కొత్తూరు,ఫిబ్రవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొత్తూరు మండలంలోని పెంజర్ల లోని స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని సందర్శించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించారు.ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించామని చెప్పారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ ఆహ్వానించారు.

# అంతారం గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుక



**తలకొండపల్లి, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో, 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్రధారులు అయ్యారు. వైష్ణవి జిల్లా డీఈఓ, సంజన మండల ఎంఈఓ, లావణ్య హెచ్ఎగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులు ఆకట్టుకునే వేషధారణలో, ఉత్సాహపూరితంగా బోధన కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాల వద్ద పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. వారి బోధన కౌశల్యం ఉపాధ్యాయులను మరియు అతిథులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా, విద్యార్థులను అభినందించిన అధికారులు, జీవితంలో స్పష్టమైన లక్ష్యాలు నిర్ధారించుకుని, కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలన్నారు. తమ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు యాదయ్య, శ్వేత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందజేసారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు ను పట్టివేత


**నర్సింహుల పేట ఫిబ్రవరి 22, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండలంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేయనైనది ఎస్సై హెచ్చరించారు. ఎర్ర చెక్రుతండాకు చెందిన జాటోత్ శీను కు చెందిన ట్రాక్టర్ ను నర్సింహుల పేట లో, కొమ్ముల వంచ శివారు దుబ్బ తండకు చెందిన జాటోతు రాజు చెందిన ఇసుక ట్రాక్టర్లను పడమటిగూడెంలో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఇసుక ట్రాక్టర్లను స్వాధీన పరుచుకొని డ్రైవర్లు,ఓనర్లపై కేసు నమోదు చేయనైనది. గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తే 100 నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్సై సురేష్ తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఆదిబట్ల మున్సిపాలిటీ-చింతపల్లి గూడ చౌరస్తా లో- కన్స్ ట్రక్షన్ అఫ్ రూరల్ రోడ్స్ (సిఆర్ఆర్) ఫండ్స్ కింద 11 -07 కిలోమీటర్లు,రూ 10 కోట్ల 50 లక్షల వ్యయం తో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల మున్సిపల్ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భీమ లింగేశ్వర స్వామి కళ్యాణానికి ఉప్పల వెంకటేష్ కి ఆహ్వానం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలోని భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే కళ్యాణానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణం కోసం 1,16,000 రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అనుచరులు మరియు బి ఆర్ ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు గారమోని గణేష్, ఆలయ కమిటీ సభ్యులు ఎం. రాజు, మాసుల రాజు, రమేష్ యాదవ్, దేవయ్య, చింతమొని రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సోల్ సదస్సులో పాల్గొన్న శివకుమార్




**ఢిల్లీ, ఫిబ్రవరి 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీలోని భారత మండపంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ (సోల్) నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథులుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు భూటాన్ ప్రధాని త్సేరింగ్ తొంగ్గే పాల్గొన్నారు. ఈ సదస్సులో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు జి.శివకుమార్ పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ, దేశానికి ప్రతి రంగంలో ప్రపంచ స్థాయి శక్తి సామర్థ్యాలు ఉన్న నాయకులు అవసరమని, భారత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రపంచ స్థాయి పరిష్కారం చూపగల సత్తా ఈ సదస్సుకు ఉందని తెలిపారు. రెండు రోజులు పాటు జరిగిన ఈ సదస్సులో అనేక మంది వక్తల సందేశాలను వినే అవకాశం కలిగిందని శివకుమార్ తెలిపారు. అనంతరం, సోల్ ఇంచార్జి డైరెక్టర్ సౌరబ్ జోహారి చేతుల మీదుగా శివకుమార్‌కు ప్రశంసపత్రం అందజేశారు.

## శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**దేవరకొండ,ఫిబ్రవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని లోకసాని శ్రీధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సంద్భంగా మాట్లాడుతూ.... ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే రోజులల్లో ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవా చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూజా స్టోర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఉప్పల





**ఎల్బీనగర్,ఫిబ్రవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: బోడుప్పల్ లో చండిష్వర్ నూతనంగా ఏర్పాటు చేసిన మణిద్వీప పూజ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.సరసమైన ధరలకు పూజ సమాను అందజేయాలని ఆయన కోరారు.

## బస్తీ దవాఖానా ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఖానాపూర్ గ్రామంలో బస్తిదవాఖానా ను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దవాఖానను ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పనిచేయాలని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయటానికే బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.బస్తీ దావఖానాలలో ప్రజలకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పేద ప్రజలకు మెరుగైన సేవలాందించాలన్నారు. ప్రజలందరూ బస్తీ దావఖనను ఊయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తల్లిద్రండులు లేని అమ్మాయి పెళ్లి కి అండగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా




**ఎల్బీనగర్,ఫిబ్రవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ లోని నాగోల్ లో..ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో బీరప్ప గడ్డ ఉప్పల్ కి చెందిన ( పద్మశాలి) సామాజిక వర్గం శ్రీ వాణీ వివాహం సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ , అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గ ఐవిఎఫ్ ఫస్ట్ మహిళ ఉప్పల స్వప్న ను మర్యాదపూర్వకంగా వారిని నివాసంలో కలిసిన సందర్భంగా పుస్తె, మెట్టెలు, చీర,గాజులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా కుల, మత భేదాలకు అతీతంగా 8 వేల మందికి పైగా అనేక పేద మరియు అగ్రవర్ణ పేదల అమ్మాయిల వివాహానికి పూస్తే మట్టెలు, చీర , గాజులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘుపతి రెడ్డి . శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తాం.

**కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 6 గ్యారంటీ పథకాలు అమలు తో పాటు సంక్షేమ పథకాలు కూడా అందచేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని 145 మంది కల్యాణలక్ష్మి 18 మంది షాధిముభారక్ లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 163 మందికి రూ .1,63,18,908/- (ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయల) చెక్కులను పెద్ద అంబర్ పేట పరిధిలోని ఇందిరా గార్డెన్స్ లో స్థానిక MRO శ్రీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో MLA మల్ రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా %మీూా% మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ..ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు%ౌ%త్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని అన్నారు పింఛన్లు కూడ ఇస్తామని అన్నారు..గత BRS ప్రభుత్వం నిర్వాకం వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పులకుప్పగా తయ్యారు అయ్యిందని అన్నారు..దశల వారీగా అన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతిని పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి




**యాచారం,ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యాచారం ఎంఈఓ కు కార్మికులతో కలిసి సిఐటియు మండల నాయకులు చందు నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఆరు నెలలుగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు ఈ నెల 24న ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో వంటలు బంద్ చేయనున్నట్లు తెలిపారు.

## టీయూసిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎగిరిశెట్టి ఆంజనేయులు



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ ప్రగతిశీల అమాలి అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాలుగు రాష్ట్ర మహాసభల్లో యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ) రాష్ట్ర కార్యదర్శిగా ఎగిరిశెట్టి ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఎగిరిశెట్టి ఆంజనేయులుకు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, జాంగిర్ బాలకృష్టి, అశోక్, బండి సుదర్శన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**వనపర్తి,ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి మండలం అప్పాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా స్వామి జిల్లా విద్యాధికారిగా హర్ష మండల విద్యాధికారిగా మీనాక్షి, ప్రధానోపాధ్యాయులు గా అరుణ్, టీచర్లుగా తులసి రాహుల్,రాం చరణ్ ,జనని గోపిక,శ్రీనిధి,రోజర్, పి ఇ టీ లు గా మనోహర్ మణికంఠలు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు గా బోధనలో మెళుకువల గురించి క్రమశిక్షణ గురించి తెలుసుకున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ప్రతాపరెడ్డి ఉపాధ్యాయినీలు శ్రీదేవి ఖ్యాతి సుదన్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## నేడు తెలంగాణ ప్రభుత్వ గురుకుల ప్రవేశ పరీక్ష



**మహబూబాబాద్, ఫిబ్రవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం రోడ్డు లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఫార్మసీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటల లోపు చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. స్వప్న రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సంపాదకీయం

## తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్య ప్రతి పిల్లవానికి అందాలంటే 15% పైనే రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కేటాయించాలి

పాఠశాల విద్యకు గతంలో బడ్జెట్ కేటాయించడంలో శ్రద్ధ చూపకపోవడం వల్ల ప్రభుత్వ విద్య ఈరోజు తీవ్ర సంక్షోభంలో కూర్చుని పోయినట్లుగా అగుపిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో విద్య కొరకు గత ఎనిమిది సంవత్సరాల లో కొత్త పథకాలు ప్రవేశపెట్టడం కానీ ,మౌలిక వసతులకు అదనపు నిధులు కానీ, టీచర్లు మరియు పర్యవేక్షణాధికారుల నియామకాలు చేపట్టలేదనేది కనిపిస్తున్నది. ఈ విషయంలో మన రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న విషయాలను విశ్లేషణ చేసుకున్నట్లయితే ఈ క్రింది కొన్ని అంశాలు మనకు అగుపిస్తాయి. 2021-2022 రాష్ట్ర బడ్జెట్లో రెండు సంవత్సరాలకు గాను స్కూలు మౌలిక వసతుల కల్పనకు రూపాయలు 4000 కోట్లు కేటాయించారు. కానీ ఆ నిధులు ఖర్చు చేసే ప్రణాళికలు మాత్రము చేయలేదని అనిపిస్తున్నది.

నేడు కనిపిస్తున్న విషయాలను చూస్తుంటే 58 శాతం మంది బాలబాలికలు ప్రైవేట్ బడులలోనే చదువుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్న 40898 బడులలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు 5926253 చదువుతున్నారు. అదేవిధంగా 10500 ప్రైవేట్ బడులలో విద్యార్థులు 34, 37,752 విద్యార్థులు చదువుకుంటున్నారు. అంటే ప్రభుత్వ బడులు ఎక్కువ పాఠశాలలో తక్కువ విద్యార్థులు చదువుతుండగా, తక్కువగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కువ విద్యార్థులు చదువుతున్న దృశ్యం దీంట్లో కనిపిస్తున్నది. సమాజంలోని అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లలు ఆర్థిక వెనక బాటు తనమున్న తల్లిదండ్రుల పిల్లలు అందరూ చదువుకోవాలంటే, ఈ విషయాలలో ఆర్థిక వసతులు ఎక్కువ కావలసి వస్తుంది. ఎందుకనగా ప్రభుత్వము బడుల నిర్వహణ, కొత్త భవనాల నిర్మాణము టీచర్ల నియామకము నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం ,రవాణా సౌకర్యము, టీచర్లకు విద్యాసామర్థ్యాలు అందించడానికి శిక్షణ, మొదలైన అంశాలకు ప్రణాళికాబద్ధంగా సరిపడు నిధులు కేటాయించాలి. విద్యాహక్కు చట్టం ప్రకారము ఇది ప్రభుత్వ బాధ్యత. అందుకు ఇప్పుడున్న దానికన్నా ఎక్కువగా విద్య కొరకు బడ్జెట్లో కేటాయించాలి. గతంలో జరిగిన కొన్ని విషయాలను చూస్తే మూడు విడుతలలో అమలు చేయాలని వేసిన మన ఊరు మనబడి లాంటి పథకాల ద్వారా సమస్య పరిష్కారం కాదు. పైపై ప్రతిపాదనలు కాకుండా సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి. ఇందు కొరకు రాష్ట్ర విద్యారంగంలో మౌలిక వసతుల కల్పన కోసం బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలి. దీని కొరకు విజ్ఞానవంతులు ఆలోచించిన కొన్ని గణాంకాలను చూస్తే 28 142 ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతి అభివృద్ధి కోసం 9845 కోట్లు అవసరం. ఎందుకంటే పాఠశాలల్లో అదనపు తరగతి గదులు గ్రంథాలయం కోసం ల్యాబ్స్ కోసం 4480 కోట్లు అవసరమవుతుంది. మన రాష్ట్రంలో ఉన్న 445 రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం సుమారుగా మౌలిక వసతుల గురించి నిర్మాణం కోసం 7120 కోట్లు అవసరం అవుతుంది. ఈ విషయంలో గతంలో విద్య కొరకు విద్యాభివృద్ధి కొరకు సోషల్ డెమోక్రటిక్ ఫోరం ఒక బడ్జెట్ ఆలోచనతో వారు చేసిన ప్రతిపాదన చూస్తే రాష్ట్రంలోని స్కూల్స్ కోసం వాటి మౌలిక వసతుల కల్పన కోసం 21 445 కోట్లు కేటాయించవలసి వస్తుందని ఒక అంచనాను వారు ప్రభుత్వానికి తెలియజేయడానికి ఒక రిపోర్టు తయారు చేసినటువంటిది కూడా మనం చూడవచ్చు. ప్రభుత్వ ఆలోచన ఒక రకంగా ఉంటుంది వాస్తవమైన పరిస్థితి ఇంకోరకంగా ఉంటుంది. దానికిగాను రాష్ట్రంలో టీచర్ స్టూడెంట్ రేషియో నిష్పత్తి 1:20 మెరుగ్గా ఉందని ప్రభుత్వ ప్రకటనలు ప్రకటిస్తున్నాయి. కానీ ఫీల్డ్ పై కొన్ని గణాంకాలతో మనం చూస్తే బడ్జెట్లో కేటాయింపు ఎందుకు ఎక్కువగా కావాలనేది తెలుస్తుంది. టీచర్ల విషయంలో చూసినట్టయితే విద్యా వ్యవస్థలో సరిపడా టీచర్లు లేరనేది అవగతం అవుతుంది. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వ రంగంలో 18,240 ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉన్నాయి. ఒక్కొక్క స్కూలుకు కనీసం ఐదుగురు టీచర్లు ఉండాలి. ఇంకా చూసినట్లయితే కనీసం గ్రామపంచాయతీలో ఐదుగురు టీచర్లు ఉండాలి. దీని ప్రకారం మన రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు 63,845 మంది టీచర్లు అవసరమవుతారు. కానీ ఈ స్థాయిలో ప్రస్తుతం పని చేస్తున్న వరు 41587 ఉపాధ్యాయులు మాత్రమే. డైస్ 2019- 20 అంటే అదనంగా 22268 టీచర్లు అవసరం అవుతుందనేది తెలుస్తుంది. రాష్ట్రంలో 3164ప్రాథమికోన్నత పాఠశాలలు ఒకటి నుండి ఏడో తరగతి వరకు నడిచే పాఠశాలలు ఉన్నాయి. వీటికి ప్రతి స్కూల్ కు 5 ప్రైమరీ టీచర్స్ ప్లస్ ఇద్దరు పండితులు ప్లస్ ఇద్దరు స్కూల్ అసిస్టెట్లు మొత్తం తొమ్మిది మంది ఉపాధ్యాయులు కావాలి. అంటే రాష్ట్రంలోని 3164 ప్రాథమికోన్నత పాఠశాలకు 9 మంది చొప్పున 28,476 మంది ఉపాధ్యాయులు ఉండాలి. కానీ ప్రస్తుతము పనిచేస్తున్న వారు 17203 ఉపాధ్యాయులు మాత్రమే, కావున ఈ పాఠశాలలకు ఇంకా 11273 ఉపాధ్యాయులు భర్తీ కావలసి ఉంది. రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల యొక్క స్థితిగతులు చూసినట్లయితే రాష్ట్రంలో ప్రస్తుతం 4661 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు తరగతులు ఉంటాయి. ఆ ఉన్నత పాఠశాల ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య 46,248 మంది. కానీ ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక హెచ్ఎం ప్లస్ ఒక పి ఈ టి ప్లస్ ఏడుగురు సబ్జెక్టు ఉపాధ్యాయులతో కలిసి 9మంది ప్రతి పాఠశాలకు ఉండాలి. దీని ప్రకారం 4661 ఉన్నత పాఠశాలలకు ఉండవలసిన ఉపాధ్యాయులు 41949 టీచర్లతో పాటు, ఆ పాఠశాలలో 250 ఆ పైన ఉన్న విద్యార్థులకు అదనంగా నలుగురు ఉపాధ్యాయులు అవసరం అవుతారు. ఉన్నత పాఠశాలలో 250 నుంచి 500 విద్యార్థులు అయితే ఏడుగురు ఉపాధ్యాయులు అదనంగా ఉండాలి. ఈ పద్ధతిలో పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి బడ్జెట్లో నిధులు అదనంగా కేటాయించవలసి వస్తుంది. కాబట్టి ఇప్పుడున్న బడ్జెట్ కాకుండా విద్య కొరకు 15% బడ్జెట్లో కేటాయించవలసిన అవసరం ఉంది. వీటి ద్వారా పై లెక్కల ప్రకారం పోస్టులను కొత్తగా ఏర్పాటు చేసి వెంటనే భర్తీ చేయవలసిన అవసరం ఉంది కాబట్టి. ఈరోజు చదువుతున్న విద్యార్థుల యొక్క ఇంగ్లీష్ మీడియం యొక్క ప్రాధాన్యత పెరుగుతున్నది. మన రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో కలిసి దాదాపు 73.6% మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్నారు. ఈ సంఖ్య ఇంగ్లీష్ మీడియం లో ఏటా పెరుగుతూ వస్తున్నది. కావున ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఇంగ్లీష్ టీచర్ల ఆవశ్యకత చాలా ఉంది. ప్రభుత్వం కూడా స్కూళ్లను ఇంగ్లీష్ మీడియాలుగా మార్చడం నిర్ణయాలు తీసుకుంటున్నది. ఈ ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య అందించడానికి అదనంగా క్లస్టర్ కు ఒక ఇంగ్లీష్ రిసోర్స్ టీచర్ను నియమించవలసిన ఆవశ్యకత ఏర్పడుతున్నది. అంటే 594 మండలాల్లో మండలానికి మూడు క్లస్టర్లు చొప్పున చూసినట్టయితే 1728 ఇంగ్లీష్ శిక్షణ పొందిన టీచర్స్ అవసరం అవుతున్నది. విద్యాభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో మానిటరింగ్ సిస్టం అనేది చాలా బాగుండాలి. ఆ విషయంలో మన రాష్ట్రాన్ని చూస్తే పర్యవేక్షణ కొరకు 33 జిల్లాలకు గాను పది జిల్లాల పూర్తి కాలపు జిల్లా విద్యాధికారులు ఉన్నారు. 66 మంది ఉపవిద్యాధికారులకు నలుగురు మాత్రమే పని చేస్తున్నది కనిపిస్తున్నది. మండలాల పరిస్థితి చూసినట్లయితే రాష్ట్రంలోని 594 మండల విద్యాధికారులు ఉండాలి కానీ నేడు 17 మంది మాత్రమే పనిచేస్తున్న విషయము కనిపిస్తున్నది. దీని ద్వారా మనకు నియంత్రణలో అధికారులు కావాలంటే విద్యా వ్యవస్థలో అధికంగా బడ్జెట్ కేటాయించవలసిన అవసరము అవగతం అవుతున్నది. ఈ యంత్రాంగా న్ని నిర్మాణం చేసుకోవడానికి కూడా అధిక బడ్జెట్ అవసరమవుతుందనేది ఈ విషయంలో కనిపిస్తున్నది. మన రాష్ట్రంలో విద్యార్థులు శారీరికంగా మానసికంగా అభివృద్ధి చెందాలని ప్రతి పిల్లవానికి మధ్యాహ్న భోజనం అందించాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. కానీ ఆ విషయంలో చూసినట్టయితే వారికి అందించే మధ్యాహ్న భోజన పథకం కు కావలసిన నిత్యావసర సరుకుల ధరలు అధికంగా ఉండడం కనిపిస్తున్నది. కావున పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా నిధులు పెంచాలి. ఈ విషయంలో చూసిన బడ్జెట్ పెంచాలని తెలుపుతున్నది. ఇందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిధులు పెంచేటట్లు ప్రణాళిక తయారుచేసి విద్యార్థులందరికీ నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం అందేటట్లు చూడవలసిన అవసరం ఉన్నది. కొన్ని సమస్యలను మనము ఒకసారి చూస్తే ఈ బడ్జెట్ పెంచడం కూడా అవసరమనేది కనిపిస్తుంది. తెలంగాణలో 27.4% విద్యార్థులు పదో తరగతి పూర్తి కాకుండా బడిమాని వేస్తున్న విషయాలు గణాంకాల ద్వారా మనకు తెలియజేస్తున్నాయి. ఎందుకు ఇలా జరుగుతుంది అని మనం ఆలోచిస్తే, వారికి నాణ్యమైన విద్య అందేటట్లు చూడడం తక్షణ కర్తవ్యం. ఈ విషయంలో కూడా బడ్జెట్ పెంచడం అనేది అవసరం అనేది మనకు తెలియజేస్తున్నది. మనకు వచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వ నివేదిక అనుసారం అభ్యసన ఫలితాలలో 240 పాయింట్లకు గాను తెలంగాణ రాష్ట్రము 36.6.లతో దేశంలోని 36 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను తెలంగాణ 35వ స్థానంలో ఉంది. మనకంటే మేఘాలయ రాష్ట్రము ఒకటి వెనుకబాటుతనంతో ఉంది. ఈ విధంగా మన తెలంగాణ రాష్ట్రము మౌలిక వసతులలో ఏర్పాట్లలో కూడా వెనుకబాటుతో ఉన్నదనేది ఈ రిపోర్ట్ లో కనిపిస్తున్నది. కావున వీటి ఆలోచన తోనైనా రాష్ట్రంలోని విద్యాభివృద్ధిని సరి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించబోయే విద్యా బడ్జెట్ కేటాయింపులు అధికంగా జరగాలి. మన కేటాయింపులో అన్ని ప్రాంతాలకు ఒకే రకంగా అంటే సమానంగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతూ ఉంటాయి. కానీ పట్టణ ప్రాంత విద్యార్థుల అవసరాలు, గ్రామీణ ప్రాంత విద్యార్థుల అవసరాలు భిన్నంగా ఉంటాయి. దీనికి తగ్గట్టుగానే ప్రణాళికలు రూపొందించాలి. కావలసిన నిధులను కేటాయించాలి. ఇది జరిగితేనే అన్ని ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు మంచి విద్యను పొందగలరు. ఇన్ని విషయాలు పరిశీలిస్తే బడ్జెట్ కేటాయింపు సుమారుగా 15%నుండి 20% వరకు కేటాయిస్తే, మన రాష్ట్రంలో గత పది సంవత్సరాలు నిర్లక్ష్యానికి గురి అయిన ప్రభుత్వ విద్యను గాడిలో పెట్టడానికి రాష్ట్ర బడ్జెట్లో పైన తెలిపిన విధంగా కేటాయించాలని అందరి ఆలోచన. ఎందుకంటే నిర్లక్ష్యానికి గురి అయిన విద్యావ్యవస్థను, విద్య హక్కు చట్టం ప్రకారము రాష్ట్ర ప్రభుత్వం నేడున్న విద్యా వ్యవస్థను, పటిష్టపరచవలసిన ఆవశ్యకత ఉంది. ప్రభుత్వము నేటి విద్యా%ఎ% వ్యవస్థకు తగ్గట్టుగా విద్యకు కావలసిన సరియైన బడ్జెట్ను కేటాయిస్తే, బడులు నిలబడగలుగుతాయి, తెలంగాణలో దిగజారిన విద్యా ప్రమాణాలు మెరుగు పడగలుగుతాయి. అందుకే తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర బడ్జెట్లో సుమారుగా 15% అయినా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కేటాయిస్తుందని నమ్ముతున్నాం.

వ్యాసకర్త
డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య
దళిత రత్న అవార్డు గ్రహీత
బాలల హక్కుల తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్



# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.


"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## జాతీయ లోక్ అదాలత్ పోలీస్ కోఆర్డినేషన్ సమావేశం



**ఆమనగల్, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మార్చ్ 08న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం పోలీస్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్ ప్రధాన న్యాయమూర్తి స్వరూప కాటం కక్షిదారులకు రాజీమార్గమే రాజ మార్గమని, తమ కేసులను రాజీద్వార పరిష్కరించుకోవాలని సూచించారు. బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్ కు హాజరై సమస్యలను రాజీమార్గంలో పరిష్కరించుకుని, పోలీసు కేసుల నుండి విముక్తి పొందాలని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు బి. కార్తీక్ (ఏపీపీ ఆమనగల్), బి. ప్రమోద్ కుమార్ (సీఐ ఆమనగల్), బి. వెంకటేష్ (ఎస్ఐ ఆమనగల్), ఎస్. శివప్రసాద్ (సీఐ కడ్తాల్), టి. వేణుగోపాల్ (సీఐ మాడుగుల్), ఏ. శ్రీకాంత్ (ఎస్ఐ తలకొండపల్లి), బధ్యానాయక్ (ఎక్సైజ్ సీఐ ఆమనగల్) మరియు కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళు

## బీరం లక్ష్మా రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రులు



**వనపర్తి,ఫిబ్రవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కొల్లాపూర్ మాజీశాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డిగత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలోచికిత్సఅనంతరం వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు ఈ విషయం తెలుసుకొన్న మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలక్ష్మా రెడ్డి ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితినిఅడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో పాటు బీఆర్ ఎస్ రాష్ట నాయకులు అభిలాష్ రావు మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డిపెంట్లవెల్లి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాజేష్,సురేందర్ గౌడ్ఉన్నారు.

## అక్రమ కేసులను అరికట్టండి డీజీపీ

**వికారాబాద్ ఫిబ్రవరి 22:(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మీద అక్రమ కేసు పెట్టాలని చూస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఈరోజు డీజీపీ కార్యాలయానికి వెళ్లి డీజీపీ జితేందర్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్, తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ దేవీప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ సీనియర్ నాయకులు దాసోజు శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధి కి విరాళం అందజేసిన పూర్వ విద్యార్థుల





**యాచారం,ఫిబ్రవరి 22( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త ఉన్నత పాఠశాల అభివృద్ధికి కోసం 1999-2000 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు మేము చదివిన పాఠశాల ను మేము అభివృద్ధి చేసుకుంటాము అని ముందుకు వచ్చి 37,000/- రూ // లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ శ్రీ కి అందజేశారు.. అలాగే విద్యార్థులకు పెన్నులు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కలకొండ అంజయ్య మాట్లాడుతూ.... పాఠశాల భివృద్ధి కోసం తమ సహాయ సహకారాలు అందించిన పూర్వ విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోజయ్య , నరేందర్ రెడ్డి, రాజు , కొండల్ రెడ్డి, బన్నె శ్రీశైలం, రాజు, పాషా ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు .

# తలకొండపల్లిలో 33/11 కేవీ సబ్ స్టేషన్ స్థలం పరిశీలన



**తలకొండపల్లి, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ శివారులో కర్కాస్ తండా సమీపంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తలకొండపల్లి మండల అధ్యక్షుడు గోకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘురాములు, ఏఎంసి డైరెక్టర్ అజీమ్, మైనారిటీ మండల అధ్యక్షుడు ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డేవిడ్ వెంకటరెడ్డి, ఎమ్మార్వో నాగార్జున, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెలికం అడ్వైజర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న దేశనేని పండిత్ రావు






**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ దేశినేని పండిత్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన టెలికం అడ్వైజర్ కమిటీ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ మీటింగ్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్‌కు చెందిన టెలికం అడ్వైజర్ మెంబర్లు దేశినేని పండిత్ రావు, కొల్లాపూర్ రాము యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా, బిఎస్ఎన్ఎల్ టెలికం అడ్వైజర్ కమిటీ వారికి వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి, మాచినేనిపల్లి, మిట్ట సద గోడు, ఉప్పునుంతల మండలంలోని పెనిమిల్లి, అయ్యవారిపల్లి, పెద్దాపురం, చారకొండ మండలంలోని ముగాచింత, వాడుక గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్ ప్రతిపాదనలు రిప్రజెంటేషన్ రూపంలో ఇవ్వడం జరిగింది.

# తలకొండపల్లిలో సీజ్ చేసిన వేబ్రిడ్జి

**తలకొండపల్లి, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండలంలోని ఎక్స్ రోడ్ సమీపంలో ఉన్న వేబ్రిడ్జిని శనివారం తూనికలు కొలతల అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి సీజ్ చేశారు. ఇటీవల గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన జీవన్ రెడ్డి అనే వ్యక్తి ఇసుకను తూకం చేయడానికి ఈ వేబ్రిడ్జి వద్ద వచ్చినప్పుడు డిజిటల్ మీటర్ సక్రమంగా పనిచేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేబ్రిడ్జిని సీజ్ చేశారు. తూనికలు, కొలతల విషయంలో అమాయకులైన రైతులు మరియు ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తూనికలు, కొలతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతల అధికారులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# భారతదేశ ప్రజలు మత రాజకీయాలను తిరస్కరిస్తూ అభివృద్ధిని కోరుకుంటున్నారు




**- నరేష్ దండు, సామాజిక కార్యకర్త**

**- 60 % పైగా ముస్లీములు ఎంఐఎం పార్టీని వ్యతిరేకిస్తున్నారు.**

**- 80% ముస్లీములు భారత దేశాన్ని లౌకిక దేశంగా ఉండాలి అని కోరుకుంటున్నారు.**

**- మతం లేని రాజకీయలు కావాలి అని కోరుకుంటున్నారు.**

**- 55% మంది ముస్లీం లు భారతదేశం చట్టాలను పాటించారు.**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నవ భారత నిర్మాణంలో మత రాజకీయాలకు తావు లేదని, దేశ ప్రగతికి హిందువులు, ముస్లింలు సమష్టిగా కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రముఖ సామాజిక కార్యకర్త నరేష్ దండు తెలిపారు. 65% హిందువులు, 65% ముస్లింలు మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టడం విరమించాలని ప్రజలు స్పష్టంగా తెలియజేస్తున్నారని ఆయన పేర్కొన్నారు భారతదేశం వంటి విభిన్నతతో కూడిన ప్రజాస్వామ్య దేశంలో మతాన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిలకు పరిమితం చేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారని నరేష్ దండు తెలిపారు. కులాన్ని కాకుండా, వ్యక్తిగత గుణగుణాలను ప్రాధాన్యత ఇవ్వాలని, మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం అప్రస్తుతమని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సమరస్యం, అభివృద్ధి సాధించాలంటే మత రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని విశ్లేషకులు సూచిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని ఉన్నత విద్యావంతులు, మేధావులు రాజకీయ నాయకులకు స్పష్టమైన సందేశం పంపుతున్నారని నరేష్ దండు తెలిపారు. మతపరంగా ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు చెల్లవని, బీజేపీ నాయకులు మరియు ముస్లిం నేతలు మతాన్ని రాజకీయాల కోసం ఉపయోగించడం మానుకోవాలని వారు హెచ్చరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మతాన్ని వ్యక్తిగత విశ్వాసంగా పరిమితం చేసుకుని, అభివృద్ధికి మొగ్గు చూపాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.


నరేష్ దండు,


**సెక్యులరిజం ప్రాముఖ్యత -ప్రజల డిమాండ్**
భారతదేశ ప్రజలు మత స్వేచ్ఛను గౌరవిస్తూ, మతాన్ని వ్యక్తిగత విశ్వాసంగా పరిమితం చేయాలని కోరుకుంటున్నారని నరేష్ దండు తెలిపారు. రాజకీయాల్లో మత హస్తక్షేపం పెరగడంతో సామాజిక విభేదాలు పెరుగుతున్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మత ప్రాతిపదికన జరిగే రాజకీయాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, దీని ప్రభావం దేశ అభివృద్ధిపై పడుతున్నదని నిపుణులు చెబుతున్నారని ఆయన అన్నారు.

**మత రాజకీయాల ప్రమాదాలు**
సామాజిక ఉద్రిక్తతలు - మతాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం వల్ల విభజన, ఘర్షణలు పెరుగుతాయి.
విభజనకర రాజకీయాలు - మతపరంగా ఓట్ల కోసం ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తుంది.
సెక్యులరిజం పీడనం - మత ఆధారిత రాజకీయాలు సెక్యులర్ సూత్రాలను నిర్వీర్యం చేస్తాయి.
దేశాభివృద్ధికి సరైన దారి - సమష్టి కృషి
భారతదేశ ప్రజలు మత రాజకీయాలను తిరస్కరించి, అభివృద్ధిని ప్రాధాన్యంగా పెట్టాలని డిమాండ్ చేస్తున్నారని నరేష్ దండు పేర్కొన్నారు.
ప్రజల అభిప్రాయాలను గౌరవించి సెక్యులరిజాన్ని బలోపేతం చేయాలి - మత విశ్వాసాలను గౌరవిస్తూనే, ప్రభుత్వ విధానాలను మతప్రభావం నుండి వేరుచేయాలి.
అంతరమత సంభాషణను పెంపొందించాలి - సమాజంలో పరస్పర అవగాహన, సహనం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి.
అభివృద్ధి, శాంతిని లక్ష్యంగా పెట్టుకోవాలి - మతాన్ని ఓటు బ్యాంకుగా మలచకుండా, దేశ సమగ్రత కోసం కృషి చేయాలి.
నాయకుల బాధ్యత - సమరస్యం, అభివృద్ధికి ముందడుగు
దేశ నాయకులు సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని
సహనానికి ప్రాధాన్యత ఇవ్వాలి - మత సామరస్యాన్ని పెంపొందించే విధంగా పనిచేయాలి.
విభజనకర వాగ్దానాలను విరమించుకోవాలి - మతపరంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటాన్ని నివారించాలి.
అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి - మతపరమైన రాజకీయాల నుండి దూరంగా ఉండి, ఆర్థిక, సామాజిక వృద్ధికి దోహదపడే విధానాలను అమలు చేయాలి.

**పౌరుల బాధ్యత - సామరస్యానికి మద్దతు**
దేశ ప్రజలు కూడా మత రాజకీయాలను తిరస్కరించి, సమాజాభివృద్ధికి మద్దతుగా నిలవాలని నరేష్ దండు పేర్కొన్నారు.
అంతర మత అవగాహన పెంచాలి - వివిధ మతాల ప్రజలు పరస్పర గౌరవంతో ముందుకు సాగాలి.
సమరస్యం కోసం కృషి చేయాలి - మత, కుల, ప్రాంత భేదాలు లేకుండా శాంతిని ప్రోత్సహించాలి.
అభివృద్ధి కేంద్రీకృత పాలన డిమాండ్ చేయాలి - నాయకుల నుండి మతరహిత అభివృద్ధి విధానాలను కోరాలి. భారతదేశ ప్రజలు మతం మరియు రాజకీయాలను వేరుగా ఉంచాలని, అభివృద్ధి కోసం నిరంతర కృషి చేయాలని కోరుకుంటున్నారని నరేష్ దండు పేర్కొన్నారు. మతంతో రాజకీయాలు చేయడం వల్ల సమాజంలో విభేదాలు పెరుగుతాయని, మతాన్ని వ్యక్తిగత విశ్వాసంగా పరిమితం చేయాలని వారు నమ్ముతున్నారని ఆయన తెలిపారు. దేశ అభివృద్ధికి మత రాజకీయాలను పూర్తిగా విరమించాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే సమష్టిగా ముందుకు సాగడమే మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారని ఆయన చెప్పారు.

# మహిత హాస్పిటల్‌లో వికటించిన వైద్యం !





**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని మహిత హాస్పిటల్‌లో డాక్టర్ యశోద భాయ్ నిర్లక్ష్యంతో శిరీష అనే మహిళ ప్రాణాపాయానికి గురయ్యారని ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. వివరాల్లోకి వెళితే, జనవరి 15న డెలివరీ కోసం శిరీష మహిత హాస్పిటల్‌కి వచ్చింది. డెలివరీ సజావుగా జరగడంతో, 10,000 రూపాయల మెడికల్ బిల్ చెల్లించాల్సి వచ్చింది. బిల్ చెల్లించిన తర్వాత, ఒకే రోజులో 15 ఇంజక్షన్లు ఇవ్వడంతో శిరీష శరీరంలోని నరాలు దెబ్బతిన్నాయని వైద్యులు తెలిపారు. డాక్టర్ యశోద భాయ్, శిరీషను వెంటనే నీలోఫర్ హాస్పిటల్‌కు తరలించాలని, లేదంటే ప్రాణాపాయం ఏర్పడవచ్చని భయపెట్టారని ఆరోపణలు ఉన్నాయి. నీలోఫర్ హాస్పిటల్‌లో పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో, ఆమెను ఉస్మానియా హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. అక్కడ కూడా ఇంజక్షన్ల వల్ల నరాలు దెబ్బతిన్నాయని డాక్టర్లు ధృవీకరించారు. శిరీష భర్త సాయికిరణ్, ఈ నిర్లక్ష్య వైద్యం కారణంగా తన భార్య ప్రాణాలకు ముప్పు వచ్చిందని ఆరోపించారు. మహిత హాస్పిటల్ డాక్టర్ యశోద భాయ్ నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాగా అధికారులు ఈ వివాదం పై తమకి ఏమీ తెలీదు అనే రీతిలో వ్యవహరించడం విమర్శలకి తావిస్తోంది. ఇంత జరిగినా జిల్లా వైద్య శాఖ అధికారులు స్పందించక పోవడం కొసమెరుపు.

# పామాయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలి

-దేశంలో మంచి నూనె కొరతను అధిగమించేందుకు పామాయిల్ సాగుని పెంచాలి

-ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యం

-సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.51 వేల సబ్సిడీ

-ఉప వైద్య కేంద్ర భవనం, వ్యవసాయ గోదాం,మార్కెట్ యార్డు నిర్మాణ%శీ%, పామాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు రూ.1.5 లక్షల ఆదాయం:ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మెన్. చిన్నా రెడ్డి

-రైతుల సమస్యలు తన సమస్యలు గా భావిస్తున్న ల సీఎం. రేవంత్ రెడ్డి :ఎంపీ. మల్లు రవి







**వనపర్తి,ఫిబ్రవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించారు..వనపర్తికి చేరుకున్న మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు.అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.రూ. 3.00 కోట్లతో పెబ్బేరులో ఇంతకుముందు కాలిపోయిన మార్కెట్ యార్డు గోదాము పునర్నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ పేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు.అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారెన్ నిల్వలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుందన్నారు.దేశంలో వంట నూనెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు.తక్కువ పెట్టుబడి తో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమే అని అన్నారు.పామాయిల్ సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు.మొక్కల పంపిణితో మొదలుకొని డ్రిప్, 4 సంవత్సరాల వరకు అంతర్ పంట సబ్సిడీ కింది ఎకరాకు 4200 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.ఆయిల్ పామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని చెప్పారు.ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందనీ త్వరలోనే 25 వేలకు చేరుకుంటుందని తెలియజేశారు.ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ,ఆగష్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని..అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరుశనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు.రైతులు రాష్ట్రంలో అత్యధికంగా పామాయిల్ సాగు చేపట్టాలని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు.రైతులు పంట మార్పిడి వైపు అలోంచించాలని వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.పామాయిల్ సాగులో భారత దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలని తెలిపారు.దేవరకద్ర శాసన సభ్యులు. మధుసూదన్ రెడ్డి , వనపర్తి శాసన సభ్యులు. మేఘా రెడ్డిలు అడిగిన అన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.సంకిరెడ్డి పల్లి గ్రామ ప్రజలకు పామాయిల్ కంపెనీ వల్ల ఎలాంటి నష్టం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరం అయిన వారు కోరుకుంటే ఇక్కడి నుంచి తరలించడానికి సైతం వెనూకాడమని హామి ఇచ్చారు.

**పామాయిల్ సాగు వల్ల మంచి ఆదాయం:ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి**

పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి తెలియజేశారు.వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్ గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.వేరుశెనగ హెక్టారులో తీసిన వేరుశెనగ నుండి వంట నూనె 0.4 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయితే పామాయిల్ గెల నుంచి హెక్టారుకు 4 మెట్రిక్ టన్నుల వంట నూనె ఉత్పత్తి అవుతుందన్నారు. పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని తెలియజేశారు.

**రైతుల సమస్యలు తన సమస్యలు గా భావిస్తున్న సీఎం. రేవంత్ రెడ్డి:ఎంపీ.మల్లు రవి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని, బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు.ఇంటింటి సర్వే, కులగణన విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.

**10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలి:దేవర కద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావుని కోరారు.సంకిరెడ్డి పల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు.భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని,మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలన్నారు.రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు.ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**జిల్లాలో 5500 ఎకరాల్లో రైతులు పామాయిల్ సాగు:వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మూడు వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నామని, జిల్లాలో వేరు సెనగ సాగు ఎక్కువగా ఉన్నందున, పెద్ద మందడి మండలంలో వేరు శెనగ పరిశోధన కేంద్రం మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి .వెంకటేశ్వర్లు,ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి.ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఠాకూర్ బాలాజీ సింగ్




**చారకొండ, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** చారకొండ మండల పరిధిలో గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వార్షికోత్సవం శనివారము ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో చారకొండ మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పిసిసి అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ ఈ కార్యక్రమానికి హాజరై, సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన నాయకులు కూడా పాల్గొన్నారు.

## బొమ్మరాశిపల్లి గ్రామంలో సామాజిక ఆడిట్ వివిధ అంశాల పరిశీలన




**ఊరుకొండ, ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామాన్ని ఊరుకొండ ఎంపీడీవో, సామాజిక ఆడిట్ టీంకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, గత సంవత్సరంలో చేపట్టిన ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులలో రికార్డులను పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌కి అందజేయాలని సూచించారు. ఈ సందర్శనలో, నర్సరీని పరిశీలించి, విత్తనాలు మొలకెత్తని బ్యాగుల్లో కొత్త విత్తనాలు నాటాలని పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌కి ఆదేశించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, అన్ని రికార్డులను అప్డేట్ చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించకుండా రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఎంపీఓ, ఏపీవో నరసింహ, ఏపీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కిషన్, ఈసీ రేనమ్మ, టి ఏ ఎల్లయ్య పాల్గొన్నారు. అదేవిధంగా ఊరుకొండ ఎంపీడీవో కూడా పాల్గొన్నారు.

## కోట గుళ్ళ శివ కళ్యాణ మహెూత్సవానికి అధికారులకు ఆహ్వానం



**గణపురం ఫిబ్రవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహెూత్సవానికి గణపురంలోని దేవాలయాలు మండల అధికారులకు ఆహ్వాన పత్రికలను శనివారం అందజేశారు.మండల కేంద్రంలోని గ్రామదేవతలు, పోచమ్మ తల్లి, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం, దక్షిణముఖ ఆంజనేయస్వామి సాయిబాబా దేవాలయాల్లో వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, వేణుగోపాలచార్యులకు స్థానిక ఎస్ఐ రేఖ అశోక్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ ల తో పాటు గణపురం పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ లకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ, ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఛత్తీశ్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో పోలీసుల కూంబింగ్

-మావోయిస్టుల డంప్.. భారీగా ఆయుధాలు స్వాధీనం

**సూక్మ ఫిబ్రవరి 22: (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఛత్తీశ్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టుల డంప్ బయటపడింది. చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రాజ్‌గూడెం గ్రామ సమీపంలోని చింతవాగు నది వద్ద భద్రత బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భారీగా ఆయుధాలు లభించినట్లు భద్రత బలగాలు తెలిపాయి. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా ఇటీవల భద్రత బలగాలు ఛత్తీశ్‌గఢ్ అడవుల్లో కూంబింగ్‌ను ముమ్మరం చేశాయి.

## సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవం.

**ఎల్బీనగర్ ఫిబ్రవరి 22/ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** భూపేష్,గుప్తా నగర్లో మెయిన్ రోడ్ పైన ఉన్న సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ పార్టీ,హస్తినాపురం డివిజన్ కార్యదర్శి ఎం డి పై మీద,డివిజన్లోని భూపేష్ గుప్తా నగర్ లో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవా, లా సందర్భంగా జండా కార్యక్రమం చేపట్టడం జరిగింది. సిపిఐ పార్టీ నేటి నుండి నాటి వరకు అనేక పోరాటాలు నిర్వహిస్తూనే ఉంది



అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పట్ల వారి సమస్యల పట్ల నిరంతరం జనాలతో మమేకమై వారి సమస్యల పట్ల పనిచేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్ని పార్టీలు వస్తున్నాయి కనుమరుగైపోతున్నాయి కానీ కమ్యూనిస్టు పార్టీ నిండు నూరేళ్లు పోసుకుంది ఎల్లప్పుడూ ఎర్రజెండా సమస్యల పైన పనిచేస్తుంది ప్రతి పనిలో ప్రతిశ్రామికుడిలో గుండెల్లో నిలిచిపోయిన ఎర్రజెండా పనిగంటల పోరాటం నుండి ఇప్పటివరకు పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చిన ఘన చరిత్ర పదివేల ఎకరాలు పంచిన భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు కమలమ్మ. స్థానిక నాయకులు రాము. సీతమ్మ. జయమ్మ .రాజు .విజయ. తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## గ్రాన్యూల్స్ చేతికి స్విస్ సంస్థ

### రూ.192 కోట్లతో కొనుగోలు చేసిన హైదరాబాదీ కంపెనీ

రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న్ కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ స్విట్జర్లాండ్‌కు చెందిన కరెన్సీ సీహెచ్‌ఎఫ్ 20 మిలియన్లు. మన కరెన్సీలో రూ.192 కోట్లకు పైమాటే.అంతర్జాతీయ కస్టమర్లను ఆకట్టుకోవడానికి, సీడీఎంవో సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోలు జరిపినట్లు కంపెనీ సీఎండీ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కొనుగోలు ఒప్పందం ఈ ఏడాది తొలి అర్థభాగం నాటికి పూర్తికాగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న థెరపెటిక్స్ సెగ్మెంట్‌తోపాటు సీడీఎంవో విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోనున్నట్లు ప్రకటించారు. చికిత్సా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.


# బ్రెజ్జా కారు అభిమానులకు షాక్..

## ధరను భారీగా పెంచేసిన కంపెనీ..!




బ్రెజ్జా కారులోని వివిధ రకాల వేరియంట్ల ధరను మారుతీ సుజుకి కంపెనీ పెంచింది. ఆ ప్రకారం ఎల్‌ఎక్స్‌ఐ ట్రిమ్ రూ.15 వేలు పెరిగింది. వీఎక్స్‌ఐ రూ.5.500, జెడ్ ఎక్స్‌ఐ రూ.11,500 పెరుగుదలను చూశాయి. అయితే టాప్ టైర్ జెడ్‌ఎక్స్‌ఐ ప్లస్ వేరియంట్ ధర మాత్రం పెరగలేదు. ప్రయాణికుల భద్రత, సౌకర్యార్థం బ్రెజ్జా కార్ల శ్రేణిలో భద్రత లక్షణాలను మెరుగుపర్చారు. దీని వల్ల ఆ కారు ధరలు పెరిగాయి. ముఖ్యంగా కారులో ఆరు ఎయిర్ బ్యాగులు ఏర్పాటు చేశారు. మూడు పాయింట్ల ఈఎల్‌ఆర్ వెనుక సెంటర్ సీటు బెల్టులు, ఎత్తును సర్దుబాటు చేయగల ఫ్రంట్ సీటు బెల్టులు, 60:40 స్ప్లిట్ వెనుక సీట్లు, కప్ హోల్డర్లతో కూడిన వెనుక సెంటర్ ఆర్మ్ రెస్టు, అడ్జెస్టబుల్ బ్యాక్ హెడ్ రెస్టులను అమర్చారు.మారుతీ సుజుకి బ్రెజ్జాలో 1.5 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీని నుంచి 6 వేల ఆర్పీఎం వద్ద 102 బీహెచ్ పీ, 44 వేల ఆర్పీఎం వద్ద 136.8 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. 5 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఎంపికలలో అందుబాటులో ఉంది. స్మార్ట్ హైబ్రిడ్ సిస్టమ్ బ్రేక్ ఎనర్జీ రీజెనరేషన్, యాక్సిలరేషన్ సమయంలో టార్క్ అసిస్ట్, ఐడిల్ స్టార్ట్ - స్టాప్ ఫంక్షన్ అదనపు ప్రత్యేకతలు. సీఎన్ జీ వెర్షన్ లో కూడా ఈ కారును అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆ మోడ్ లో ఇంజిన్ నుంచి 86 బీహెచ్పీ, 121 ఎన్ ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. ప్రత్యేకంగా మాన్యువల్ గేర్ బాక్స్ ను జత చేశారు. మారుతీ సుజుకి బ్రెజ్జా కారులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేతో కూడిన టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్, సన్ రూఫ్, వైర్ లెస్ చార్జర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, క్రూయిజ్ కంట్రోల్ తదితర ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. ఎల్‌ఎక్స్‌ఐ, వీఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ ప్లస్ అనే నాలుగు రకాల వేరియంట్లలో ఈ కారు అందుబాటులోకి వచ్చింది. దీనిలో 328 లీటర్ల బూట్ స్పేస్ చాలా అనుకూలంగా ఉంది. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న స్కోడా కైలాక్, హ్యుందాయ్ వెన్యూ, కియా సోనెట్, ట్టాటా నెక్సాన్, నిస్సాన్ మాగ్నైట్, రినాల్ట్ కిగర్, మహీంద్రా ఎక్స్ యూవీ 3ఎక్స్ వో కార్లతో మారుతీ బ్రెజ్జా పోటీ పడనుంది

# అబ్బబ్బా.. చాలా రోజులుకు బంగారం ధర తగ్గిందండోయ్



బంగారం అంటేనే కొందరికి బలమైన సెంటిమెంట్. మరికొందరికి ఇన్వెస్ట్‌మెంట్ ఎలిమెంట్. భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే మన దగ్గర ఉన్న బంగారమే మన ఆస్తి. అందుకే.. సంపన్నులకే కాదు.. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సైతం బంగారం ఒక పెట్టుబడి వస్తువుగా మారింది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారానికి డిమాండ్ మరింత పెరిగింది. దీనికి తోడు అమెరికాలోకి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపి అది కాస్త బంగారం ధరలు పెరిగేలా చేస్తున్నాయి. అయితే నాలుగు రోజులుగా పైకి ఎగబాగిన ధర స్వల్పంగా తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల జ్యూయలరీ బంగారం రేటు 10 గ్రాములపై రూ.450 మేర తగ్గింది. దీంతో తులం రేటు రూ. 80 వేల 250 వద్దకు దిగివచ్చింది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర తులానికి రూ.60 పెరిగి రూ.88 వేల 100 వద్దకు చేరింది. విజయవాడలో 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు 10 గ్రాముల ధర రూ.88,065గా ఉంది. 22 క్యారెట్ల ఆభరణాల బంగారం రేటు ధర రూ.80,240గా ఉంది.హైదరాబాద్ మార్కెట్లో వెండి స్వల్పంగా తగ్గింది. కేజీ వెండి రేటు రూ.100 తగ్గింది. దీంతో ప్రస్తుత ధర రూ. 1,07,900గా ఉంది. ఇవి శనివారం ఉదయం సమయంలో ఉన్న ధరలు. మధ్యాహ్నానికి రేట్లలో హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, మారుతున్న అంతర్జాతీయ పరిణామాలు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వు, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు.. ఇవన్నీ బంగారం ధరల్ని శాసించే అంశాలే. కాగా పది గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేట్ లక్ష మార్క్‌ను త్వరలో టచ్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# నేడు పాకిస్తాన్‌తో భారత్ మ్యాచ్

-ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ దే పైచేయి
-దుబాయ్ వేదికల్లో టీమిండియాకు అద్భుత రికార్డు
-బంగ్లాపై గెలుపుతో ఊపులో భారత్




భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నేడు దుబాయ్‌లో జరగనుంది. భారత్ బంగ్లాదేశ్‌పై గెలిచి మంచి ఊపులో ఉంది. పాక్‌పై భారత్ రికార్డు బలంగా ఉన్నా, ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ పైచేయి. . నిజానికి టోర్నమెంట్ కంటే కూడా పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌పైనే భారత్ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టోర్నీ అంతా ఒకెత్తు అయితే.. దాయది దేశం పాకిస్తాన్‌తో భారత్ తలపడనున్న మ్యాచ్ మరో ఎత్తు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్తాన్‌తో భారత్ తలపడనుంది. ఇక, ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ కోసం ఆన్‌లైన్‌లో టిక్కెట్లను సేల్‌కి పెడితే.. నిమిషాల్లో ఖతమయ్యాయి. బుకింగ్ వెయిటింగ్ టైమ్ గంటకు పైన ఉందంటేనే అర్థం చేసుకోవచ్చు, ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారని. ప్రస్తుతం రెండు టీమ్స్‌లో భారత్ బలంగా కనిపించినా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం పాకిస్థాన్ టీమ్‌దే పైచేయి ఉంది. ఈ టోర్నమెంట్‌లో రెండు జట్ల మధ్య జరిగిన ఐదు మ్యాచుల్లో పాక్ మూడు మ్యాచుల్లో గెలుపొందింది. ఇందులో 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌పై పాక్ విజయం సాధించింది. మొత్తంగా భారత్-పాక్ మధ్య మొత్తం 134 మ్యాచులు జరిగాయి. వీటిలో భారత్ 56 మ్యాచులు గెలుపొందగా.. పాక్ 73 మ్యాచుల్లో విజయం సాధించింది. ఐదు మ్యాచుల్లో రిజల్ట్ తేలలేదు. ఐతే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మొదటి మ్యాచ్‌లో పాక్ పేలవ ప్రదర్శన కనబర్చింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 320 టార్గెట్‌ను పాక్ చేదించలేకపోయింది. కేవలం 260 పరుగులకే ఆలౌటైంది. దీంతో పాక్ పెర్ఫామెన్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో టీమిండియాకు మంచి రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన 15 మ్యాచుల్లో పది మ్యాచులు భారత్ గెలుపొందింది. ఐతే.. వన్డేల్లో ఆరుసార్లు తలపడగా.. ఇందులో ఐదు మ్యాచుల్లో భారత్ విజయం సాధించింది. ఒకమ్యాచ్ టైగా ముగిసింది. అంటే దుబాయ్ వేదికగా జరిగిన వన్డేల్లో టీమిండియాకు అద్భుత రికార్డు ఉంది. మరోవైపు భారత్ తమ తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో ఆడింది. భారత్ బౌలర్ల ధాటికి బంగ్లా కేవలం 228 పరుగులకే ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్.. మరో నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే టార్గెట్‌ను ఫినిష్ చేసింది. దీంతో ఆడిన ఫస్ట్ మ్యాచ్ గెలిచి.. టోర్నీని మంచి పాజిటివ్ వైబ్‌తో ప్రారంభించింది టీమిండియా.బంగ్లాపై ఆడిన టీమ్‌తోనే పాక్‌పై కూడా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఐతే, కుల్దీప్ యాదవ్‌కి బదులుగా వరుణ్ ఛక్రవర్తిని తీసుకుంటారనే అంచనాలు ఉన్నాయి. బంగ్లాపై మ్యాచ్‌లో కుల్దీప్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. అంతేకాకుండా.. పరుగులు కూడా బాగానే ఇచ్చాడు. ఈ నేపథ్యంలో మంచి ఫామ్‌లో ఉన్న వరుణ్‌ను జట్టులోకి తీసుకుంటారని తెలుస్తోంది. రెండు వారాలపాటు సాగే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్, %ఖాాజు%లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తారు. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొననున్నాయి. 19 రోజుల పాటు 15 మ్యాచ్‌లు ఆడతాయి. గ్రూప్ %ూ%లో బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్ %దీ%లో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టీమ్స్ ఉన్నాయి.

# బెన్ డకెట్ కళ్లు చెదిరే సెంచరీ


-ఆస్ట్రేలియా ముందు 352 పరుగుల లక్ష్యం




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ అదిరే దూకుడు ప్రదర్శన చేసింది. బెన్ డకెట్ (143 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్ ల సాయంతో 165) సెంచరీ తోడవ్వడంతో ఆస్ట్రేలియా ముందు ఏకంగా 352 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బెన్ డకెట్ తో పాటు జో రూట్ (78 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 68 పరుగులు) కూడా మంచిగా రాణించి అర్థ శతకంతో మెరిశాడు. చివర్లో లియామ్ లివింగ్ స్టోన్(14), జోఫ్రా ఆర్చర్ (21) పర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్ ద్వార్ షూయిస్ 3 వికెట్లు పడగొట్టగా.. అడం జంపా, మార్నస్ లబుషేన్ తలో రెండు వికెట్లు తీశారు. గ్లెన్ మ్యాక్స్ వెల్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.

# స్పోర్ట్స్

## పాకిస్థాన్ గడ్డపై భారత జాతీయ గీతం!




ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీలోని అగ్రశ్రేణి జట్లైన ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ హోరాహోరీగా తలపడుతున్నాయి. లాహోర్ లోని గడాఫీ స్టేడియం వేదికగా ఈ పోరు సాగుతోంది. ఈ మ్యాచ్ లో ఎలాగైనా గెలిచి అడుగు ముందుకు వేయాలని ఇరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్ టాస్ సమయంలో ఓ చిన్న తప్పిదం జరిగింది. సాధారణంగా మైదానంలో ఆడుతోన్న మ్యాచ్ ప్లేయర్లు.. ఆట ప్రారంభానికి ముందు తమ దేశ జాతీయ గీతాన్ని ఆలపించడం సంప్రదాయం. అదే సమయంలో ఆయా దేశాల జాతీయ గీతాన్ని బ్యాక్ గ్రౌండ్ లోనూ ప్లే చేస్తుంటారు. కానీ ఆసీస్ - ఇంగ్లాండ్ మ్యాచ్ లో అనుకోకుండా భారత జాతీయ గీతాన్ని ప్లే చేసేశారు. మొదట ఇంగ్లాండ్ జాతీయ గీతాన్ని ప్లే చేయగా.. అనంతరం ఇండియన్ నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. కానీ ఆ వెంటనే సెకన్ల వ్యవధిలో మళ్లీ ఆస్ట్రేలియా నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో నెటిజన్లు పాక్ గడ్డపై భారత జాతీయ గీతం అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా,ఈ మ్యాచ్ లో భాగంగా ముందుగా టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ బ్యాటింగ్ కు దిగింది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ జట్టు 11 ఓవర్ల సమయానికి 2 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది.

**ఆస్ట్రేలియా తుది జట్టు :**
మ్యాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కేరీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వారిషూస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్

**ఇంగ్లాండ్ తుది జట్టు :**
ఫిలిప్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్ స్టోన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, మార్క్ వుడ్